# అజ్జరంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**– పాల్గొన్న మంత్రి దుర్గేష్**





**పెరవలి,మేజర్‌న్యూస్ :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జులై 4వ తేదీ గురువారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అజ్జరం గ్రామంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ బ్రిటీష్‌సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు 127వ జయంతి ఇంత ఘనంగా జరిపిస్తున్న అజ్జరం యువకులకు రాష్ట్రవ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదములు అన్నారు. 27 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర్యం కోసం తన జీవితం త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి అన్నారు. అల్లూరి చనిపోయి దశాబ్ద కాలం అయినా దేశ ప్రజలగుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారు అన్నారు. ఆయన సిద్ధాంతాలు ఆశయాలు స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ తో పాటు అజ్జరం గ్రామ సర్పంచ్ సుధా భూషణం బూరుగుపల్లి శ్రీనివాస్ డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతి రాజు రవివర్మ అతికాల కృష్ణమ్మ పిప్పర రవికుమార్ నందిప శ్రీనివాస చక్రవర్తి తదితరు నాయకులతోపాటు అల్లూరి సేవా సమితి సభ్యులు యువకులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,5 జూలై 2024



# దేవాదాయశాఖలో అడ్డగోలు పోస్టింగ్‌లు

- రెగ్యులర్ ఉద్యోగుల నిబంధనలకు ఉల్లంఘించి బదిలీలు
- నాలుగు నెలలుగా జీతాలు రాని వైనం
- మంత్రి జోక్యం చేసుకోవాలని ఈవోల వినతి

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** దేవదాయ శాఖలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన అవినీతి అక్రమలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏశాఖలో అయినా రెగ్యులర్ ఉద్యోగులను అదే పోస్టులో కొనసాగిస్తూ ఖాళీగా ఉన్నచోట ఇన్చార్జిగా నియమించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఎమ్మెల్యేల మాటకు పెత్తనం వేసి నిబంధనలు తుంగలోతొక్కేశారు. దీంతోపలువురుఈవోలులూపులైన్లోకి వెళ్లిపోయారు. అనుభవంలేనివారుఉన్నత పదవులుఅనుభవిస్తున్నారు. అయినప్పటికీ వారికి కూడా వారికి జీతాలు లేకుండా నాలుగు నెలల నుంచి అవస్థలు పడుతున్నారు. ఎందుకు వచ్చిన ఉద్యోగాలంటూవారుకన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కాకినాడ రూరల్ ఇంద్రపాలెం సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఈవోగాజయసత్యనారాయణపనిచేస్తున్నారు. ఆయన సీనియర్ అధికారి. మరో ఏడాదిలో బదిలీ కానున్న పదవి విరమణ చేయనున్నారు. అయితే ఆయనను కొందరిఒత్తిళ్ళ మేరకు అక్కడి నుంచి తప్పించి వేరే ఆలయానికి ఇంచార్జిగా పెట్టారు. ఇక్కడ జీతం తీసుకుంటూ అక్కడ పని చేయాల్సి వస్తోంది. ఆయన ఇక్కడ రెగ్యులర్ ఉద్యోగి. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం బదిలీలపై నిషేధం ఎత్తివేసిన తర్వాత మాత్రమే ఇలాంటివారిని బదిలీ చేయాల్సి ఉంటుంది. కానీ ఉన్నతాధికారులు బదిలీలకు లొంగిపోయి ఆయననుఅక్కడి నుంచి తప్పించారు. ప్రభుత్వం ఓటమి చెందింది కొత్త ప్రభుత్వం వచ్చింది. నిబంధనలు ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో తిరిగి పాత స్థానంలోనే నియమించారు. అదేవిధంగా కాకినాడ డీఈవో కార్యాలయంలో పనిచేసే ఉద్యోగిని ఎలాంటి బదిలీలు లేకుండానే పశ్చిమగోదావరి జిల్లా డీఈవోగా నియమించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పనిచేస్తున్న ఓఈఓను అక్కడ నుంచి ప్రత్తిపాడు నియోజకవర్గంకు బదిలీ చేసేసారు. అదే నియోజకవర్గంలో పని చేస్తున్న మరో ఈఓ ను నేరుగా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోనియూ.కొత్తపల్లి మండలంలో నియమించారు. తునిలోపనిచేస్తున్న ఓఈఓను విశాఖకు బదిలీచేశారు.



గొల్లల మామిడాడలో పని చేయాల్సిన ఈఓను రాజమండ్రి బదిలీ చేశారు. బదిలీలపై నిషేధం ఉన్న సమయంలో వీరినిఎలాబదిలీచేశారంటూ ఈవోలునిల దీస్తున్నారు. వారినిఅదేస్థానంలో కొనసాగిస్తూ కొత్తచోట ఇన్చార్జిగా నియమించడం సాంప్రదాయం. కానీఅలా కాకుండా ఏకంగా బదిలీలే చేసేసారు. ఇది పూర్తిగాగతప్రభుత్వహయంలోజరిగిన అవినీతికి నిదర్శనంఅంటున్నారుఈవోలు. అప్పుడునోరు విప్పలేకపోయాం. కనీసం ఇప్పుడైనా ప్రభుత్వం సరిచేయాలని కోరుతున్నారు. కొందరు ఈఓ లకు గ్రేడ్ 1, మరికొందరికి అసిస్టెంట్ కమిషనర్, ఇంకొందరికి డిప్యూటీ కమిషనర్ లుగా పదోన్నతులు ద్వారా పోస్టింగ్‌లు ఇచ్చారు. నిబంధనల ప్రకారం ఈ పదోన్నతులు చెల్లవు. పదోన్నతులు కల్పించాలంటే డిపార్ట్మెంట్ ప్రమోషన్ కమిటీ (డి.పి.సి.) ద్వారా ఇవ్వాలి. దీంతో వీరికి నాలుగు నెలలుగా జీతాలు లేవు. ఒక చోట పని చేస్తున్నవారిని మరోచోటకు బదిలీ చేశారు. ఇంకొంతమందికి పదోన్నతులు ఇచ్చేసారు. వీటికి కూడా విలువలేదు. బదిలీ అయినవారు పాత స్థానంలో జీతం తీసుకుంటూ కొత్త స్థానంలో పనిచేస్తున్నారు. పదోన్నతులు పొందినవారు అటు పాత జీతం రావడం లేదు.

ఇటు కొత్త జీతం రావడం లేదు. రెంటికీ చెడ్డ రేవడిగా తయారయ్యారు. కొందరు అధికారులు ముడుపులు తీసుకుని ఇలాంటి వ్యవహారాలుచేశారని, మరి కొందరు అప్పటి వైసిపి ప్రజాప్రతినిధుల మెప్పుకోసంవారి సిఫార్సులుమేరకుబదిలీలు చేశారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీనిపై దేవాదాయ శాఖ మంత్రి నీతి నిజాయితీ గల ఐఏఎస్ అధికారులతో దర్యాప్తు చేయించాలని,విచారణజరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని, అక్రమ ప్రమోషన్లు రద్దు చేయాలని దేవాదాయ ఈఓల సంఘం కోరుతోంది. వాస్తవానికి కమిషనర్‌కుమంచిగుర్తింపుఉన్నప్పటికీ ఆయన పై కూడా పెద్ద ఎత్తున రాజకీయ ఒత్తిళ్లు రావడంతో పదోన్నతులు ఆయన ఇచ్చారని చెబుతున్నారు.

## అల్లూరి 127వ జయంతిలో పాల్గొన్న చైర్‌పర్సన్, ఎంపిడిఓ ఉషారాణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎం.ఉషారాణి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారా మరాజు పోరాట పటిమ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, ఇఓ & పిఆర్‌డి నక్కా సత్యనారాయణమూర్తి, సిబ్బంది జగన్నాధరావు, మహేష్, సుధాకర్, పంచాయతీ సెక్రటరీలు పద్మరాజు, కార్యాలయ సిబ్బంది శ్రీరామ్, రోజా, పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో అల్లూరి జయంతి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌లు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు విడదాసరి రాజా, విజ్ఞపు రాజశేఖర్, ఆరెళ్ళ రాఘవ, పప్పుల దుర్గారావు, త్సలికి సత్యభాస్కరరావు, గోళ్ళ విజయలక్ష్మీ, తాటికొండ వెంకటలక్ష్మీ, కోఆప్షన్ మెంబర్లు షేక్ రఫీ, గంగ, వైసిపి నాయకులు నీలం పండు, బొబ్బిలి హరిబాబు, గడపా శివ, మున్సిపల్ సిబ్బంది డిఇ ఆదినారాయణరావు, ఆర్వో వేదుల చంద్రశేఖరం, రవి, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, పలువురు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశంకోసం ప్రాణంపెట్టిన మహావీరుడు "అల్లూరి"



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి దేశం కోసం ప్రాణంపెట్టిన విప్లవ చైతన్య వీరుడు అల్లూరి సీతారామ రాజు అని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నారాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) లు అన్నారు. మన్యం వీరుడు అల్లూరి 127వ జయంతి కార్యక్రమాలు గురువారం నియోజకవర్గంలో సామర్లకోట ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీతారామరాజు పోరాట పటిమను ప్రతివారు కలిగివుండి దేశం శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. సామర్లకోట మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్‌లు, కౌన్సిలర్‌లు, అధికారులు అల్లూరి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఇంకా సామర్లకోట పట్టణంలో బళ్లామార్కెట్ సెంటర్‌లో అల్లూరి విగ్రహానికి భారత్ మాతా సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.గొరకపూడి చిన్నయ్య దొర పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే సామర్లకోట, పెదాపురం పట్టణాల్లో సిఐటియు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి కార్యక్రమాలను ఘనంగా జరిపించారు. అలాగే సామర్లకోట 13వ వార్డులోని బలుసుల పేట అల్లూరి సీతారామ రాజు పార్కులో వార్డు కౌన్సిలర్ నేతల హరిబాబు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి కార్యక్రమం నిర్వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి దంపతులు, మాజీ కౌన్సిలర్ కాళ్ల లక్ష్మి నారాయణ, స్థానిక నాయకులు అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఇంకా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా నాయకులు అడబాల కుమారస్వామి, బలుసు వాసు, మున్సిపల్ కమిషనర్ లు జె రామారావు, పద్మావతి, డిప్యూటీ తహసీల్దార్ ఆర్ శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్ లు, అధికారులు, తెదేపా, జనసేన కూటమి నాయకులు అల్లూరి యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి

**– పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జనసేన నాయకులు పిల్లా శ్రీధర్**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా ఆశయాలనుముందుకు తీసుకెళ్లే విధంగా అందరూ పని చేయాలని, వంగవీటి మోహన్ రంగ ఒక జాతికి, ఒక మతానికి చెందిన వారు కాదని, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మన రంగా గారి ఆశయాలతో ముందుకు వెళుతున్న జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకుఅనుగుణంగాప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. జనసేన పార్టీకి మనం బలంగా పనిచేస్తూ... పిఠాపురంలో జనసేన పార్టీ తప్ప ఏపార్టీ పనిచేయని విధంగా జనసేన పార్టీ ఎదుగుదలకు మనమందరం కలిసి కష్టపడి పనిచేయాలని పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిల్లా శివశంకర్, మరియు ఇతర జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వారంపూడి అవినీతితో పోర్టు కార్మికుల జీవితాలు చీకటి మయం

**– ద్వారంపూడి అండతో చెలరేగిన మాఫియా – కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి దురాగతంతో కాకినాడ పోర్టు గుడ్‌విల్ దెబ్బ తినడమే కాకుండా పోర్టుపై ఆధారపడి జీవిస్తున్న 20 వేల మంది పోర్టు కార్మికుల జీవితాలు చీకటి మయంలో పడిందని, బార్జి ఓనర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారులు దారుణంగా నష్టపోయే పరిస్థితి కాకినాడ పోర్టులో నెలకొందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు. గురువారం కొండబాబు ఛాంబర్ ప్రతినిధులు బార్జ్ ఓనర్స్‌తో కలిసి పోర్టు ప్రాంతాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా కొండబాబు మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి స్వార్ధ ప్రయోజనం కోసం అక్రమ వ్యాపారాల కోసం కాకినాడ పోర్టును అడ్డాగా చేసుకుని దోచుకోవడం జరిగిందని, వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ద్వారంపూడి చేసిన అక్రమాల ఫలితంగా కాకినాడ పోర్ట్ కి భారీ నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. పోర్టులు అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తే, వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత కాకినాడ పోర్టు భూములను తాకట్టు పెట్టి వచ్చిన సొమ్ములు వాటాల రూపంలో పంచుకున్నారని, ద్వారంపూడి అనుచరుడు షాన్ మేరైన్ అధినేత అలీషా 3100 స్క్వేర్ యార్డ్ భూమిని లీజ్ కు తీసుకుని సుమారు 6000 స్క్వేర్ యార్డు భూమిని ఆక్రమించుకుని అక్రమ వ్యాపారం చేస్తున్నా అధికార యంత్రాంగం నిద్ర నటించిందని తెలిపారు. కేవలం ద్వారంపూడి అండ చూసుకుని పోర్టులో అన్యాయం, అక్రమాలు హద్దు మీరిపోయాయని అన్నారు. వాటాల పంపకాల కోసం ఒక పనిని రెండుసార్లు ప్రారంభోత్సవాలు చేసి డ్రెజ్జింగ్ పేరుతో కోట్లు నొక్కేసి అరకొరగా పూర్తి చేసినా పోర్టు అధికారి నోరు మెదపకపోవడం వెనుక ద్వారంపూడి హస్తం ఉందని తెలిపారు. తీరా డ్రెడ్జింగ్ పూర్తి చేసి నాలుగు నెలలు కాకపోయినా సముద్రంలో ఇసుకమేటలు తగిలి బార్జిల కార్యకలాపాలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. తక్షణమే కాకినాడ పోర్టులో జరుగుతున్న చట్టవ్యతిరేక పనులపై పోర్టు అధికారి జోక్యం చేసుకుని ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని స్వాదినం చేసుకోవాలని లేని పక్షంలో మొత్తం లీజు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఐపిఎల్ బాబు, డాక్టర్ రామ్మూర్తి, పెనుపోతు సూర్యారావు,సంఘాన్ని సత్తిబాబు, మద్దు విజయ్, కర్రీ భద్రరావు,మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్ తదితరులు ఉన్నారు.

## కువైట్ అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేత

**– మంత్రి కందుల దుర్గేష్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కువైట్ అగ్ని ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు సీఎం సహాయ నిధి నుంచి చేరో ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా కల్పించడం జరిగిందని రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక గోదావరి బండ్ వద్ద నిర్వహించిన అల్లూరి జయంతి వేడుకల సందర్భంలో బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి చెక్కును అందచేశారు. ఈ సంధర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఇటివల కువైట్ దేశంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన జిల్లాకు చెందిన ముల్లేటి సత్య నారాయణ , మీసాల ఈశ్వరుడు కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా కలిసి, మృతులకి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. జూన్ 12న కువైట్‌లోని ఏడు అంతస్తుల భవనంలో ని వంట గదిలో జరిగిన ప్రమాదంలో మృత్యు వాత పడినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లి మనోధైర్యం కల్పించాలని పేర్కొనడం జరిగిందని , వారి ఇంటికి స్వయంగా వెళ్ళి పరామర్శించి , ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి బాధిత కుటుంబాలకు చేరో ఐదు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన చెక్కులని అందచేశామన్నారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తామని ఆకుటుంబాలని మంత్రి భరోసా కల్పించడం జరిగింది. ఈ సంధర్భంగా ముల్లేటి సత్యనారాయణ సతీమణి అనంతలక్ష్మి తరపున కుమారుడు వెంకట సాయికి , మీసాల ఈశ్వరుడు భార్య చిట్టి కాసులకి మంత్రి కందుల దుర్గేష్ , కలెక్టర్ పి. ప్రశాంతి, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిల చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందచేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కులమతాలకు అతీతంగా స్వాతంత్ర్య సమరయోధుల జయంతి వేడుకలు జరపాలి

**– ఎమ్మెల్యే ముప్పిడి**



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుల జయంతి కార్యక్రమాలను కులమతాలకు అతీతంగా నిర్వహించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి కార్యక్రమాన్ని గురువారంనాడు మెయిన్ రోడ్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద గోదావరి మాత క్షత్రియ సంఘం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కులాలకు అతీతంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. అల్లూరి సీతారామరాజు గిరిజన సమస్యలు పరిష్కరించడం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. నాడు బ్రిటిష్ నియంత పాలనపై అల్లూరి సీతారామరాజు మన్యంలో ప్రజలను సమీకరించి దేశ స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణాలు సైతం త్యాగం చేశారని అలాంటి స్వతంత్ర సమరయోధులను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ సమగ్రతకు పాటుపడాలని అన్నారు. గత ప్రభుత్వంలో స్వాతంత్ర సమరయోధుల జయంతి,వర్ధంతి కార్యక్రమాలను పట్టించుకోకపోవడంతో ప్రజలు వారి కార్యక్రమాలు కులాలపరంగా నిర్వహిస్తున్నారని అన్నారు. స్వతంత్ర సమరయోధుల జీవితాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కొవ్వూరు ఆర్డీవో అశుతోష్ శ్రీ వాస్తవ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజనుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. తాను ట్రైనింగ్ లో గిరిజన ప్రాంతంలో పనిచేశానని వారి సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోదావరి మాత క్షత్రియ సామాజిక వర్గం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, ఇన్చార్జి కమిషనర్ పి.కిషోర్, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ, క్షత్రియ సామాజిక వర్గ అధ్యక్షులు చెరుకూరి సాయి రామ కృష్ణరాజు, ఎం.రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చినరాజప్పను కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటి సిబ్బంది



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్పను పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటి సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో యుడిసి కె.వి.సత్యనారాయణ, సూపర్‌వైజర్ టి.శ్రీదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చిరుధాన్యాలు సాగు చేసే విధంగా ప్రొత్సాహం

**– వ్యవసాయ శాఖ జెడిఎ ఎన్.విజయ్‌కుమార్**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిరుధాన్యాలు సాగుచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాయని కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ జెడిఏ ఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పెద్దాపురం మండలం వాలుతిమ్మాపురం గ్రామంలో గతంలో దుంప సాగుచేసే రైతులతో సమావేశం మరియు క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సైనం సాల్మన్‌రాజు వ్యవసాయ క్షేత్రంలో జెడిఏ మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో వాతావరణం రాగులు వంటి చిరుధాన్య పంటలకు అనుకూలమని, రైతులు ప్రయోగాత్మకంగా జూలై నెలాఖరులోపు ఎకరానికి మూడు కెజిల చొప్పున రాగుల విత్తనాలు వేస్తున్నట్లైతే 120 రోజులు పంట కాలం తరువాత ఎకరానికి 8 నుంచి 10 క్వింటాల్ దిగుబడి వస్తుందని రైతులకు తెలిపారు. డిడిఏ హరి మాట్లాడుతూ పెద్దాపురం మెట్ట ప్రాంతంలో కర్రపెండలం పంటకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలు వేసి రైతులు మంచి లాభాలు అర్జించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెద్దం ఏసుబాబు, బూసి శ్రీను, పితాని వీరభద్రరావు, భీమరాజు, ఏడిఏలు మాధవి, దైవకుమార్, ఏఓ కె.సంజయ్‌కుమార్, ఏఇఓ ఎన్.ప్రసాద్, విహెచ్‌ఏ మల్లిక, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## లాటరిలో జిల్లాకు చెందిన రైతులకు వెండి బహుమతులు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఏ.పిమార్క్ ఫెడ్ ఈస్ట్ గోదావరి తూర్పు గోదావరి జిల్లా 2023-24 రబీ సీజన్‌లో కోరమాండల్ ఇంటర్నేషనల్ నిర్వహించిన రైతు సంబరాలు ద్వారా ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు లాటరీ పద్ధతిలో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం కాపవరంకి చెందిన జమ్ముకృష్ణ, నల్లజర్ల మండలం అనంతపల్లికి చెందిన పేరబత్తుల సతీష్ కి 50 గ్రాముల చొప్పున వెండి అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగాలాటరిలో రైతులకు వెండి బహుమతులు ఏ.పి మార్క్ ఫెడ్ ఈస్ట్ గోదావరి తూర్పు గోదావరి జిల్లా 2023-24 రబీ సీజన్‌లో కోరమాండల్ ఇంటర్నేషనల్ నిర్వహించిన రైతు సంబరాలు ద్వారా ఎరువులు కొనుగుల చేసిన రైతులకు లాటరీ పద్ధతిలో బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో బిక్కవోలు మండలం కాపవరంకి చెందిన జమ్ము కృష్ణ , నల్లజర్ల మండలం అనంతపల్లి కి చెందిన పేరాబత్తుల సతీష్ గారికి 50 గ్రాముల వెండి అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, మార్క్ఫ్ జిల్లా మేనేజర్ డి. ప్రతాప్, కో రోమండల్ సీనియర్ మేనేజర్ విజయకుమార్ పాల్గొన్నారు.

## వర్షాలు కురిసి పంటలు పండాలంటూ మాలకొండమ్మ తల్లి ఊరేగింపు



రాజవొమ్మంగి,, మేజర్ న్యూస్ : ఈ ఏడాది సమయానికి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మాల కొండమ్మ తల్లిని వేడుకుంటూ గురువారం రాజవొమ్మంగి లో అమ్మవారి ఊరేగింపు సాగింది. ప్రతి సంవత్సరం జూలై నెలలో గ్రామ పెద్దలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి నైవేద్యం పెట్టి సమయానికి వర్షాలు పడాలని మొక్కుకుంటారు. గ్రామ శివారున అమ్మవారికి నైవేద్యం పెట్టి వేడుకలు జరుపుకున్నారు.

## కిట్స్ మహిళా ఫార్మసి కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండల పరిధిలో ఉన్న దివిలి గ్రామంలో గల కిట్స్ మహిళల ఫార్మసి కళాశాలలో ప్రముఖ జాతీయ సంస్థ అపోలో ఫార్మసి ఆధ్వర్యంలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.గుడిపాటి మధు మాట్లాడుతూ వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు ఈ ఎంపికకు హాజరయ్యారని వారికి వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని, కంపెనీ తరపున 18 మందిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపికైన వారికి 2–3 లక్షలు వార్షిక ఆదాయం అందజేస్తారని ఆయన తెలిపారు. ఎంపికైనవారు వెంటనే రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.రాజేష్ (రీజనల్ మేనేజర్), ఎల్.నరేష్ కళ్యాణ్ (బ్రాంచ్ ఇన్‌చార్జి), మరియు కళాశాల అధ్యాపకులు, ఏఓ పెదకాపు, తదితరులు పాల్గొన్నారు.

# జింబాబ్వే విద్యార్థినులకు డయేరియా







**– ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స**
**– పరామర్శించిన కమిషనర్, ఎంహెచ్ఓ**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్నజింబాబ్వేదేశానికిచెందినఏడుగురువిద్యార్థినులు డయేరియా బారిన పడ్డారు.వెంటనే వీరిని ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.జింబాబ్వేనుంచిఇక్కడకు వచ్చి డిగ్రీ చదువుతున్న వీరు అకస్మాత్తుగా బుధవారం అస్వస్థతకు గురికావడంతో కళాశాల యాజమాన్యం ప్రైవేటు ఆసుపత్రికి తరలించింది. విషయం తెలిసిన వెంటనే నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు ఆదేశాల మేరకు కాకినాడ నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ పృథ్వి చరణ్, ఆహార తనిఖీ అధికారులు విద్యార్థులుఉంటున్నహాస్టల్‌ను సందర్శించారు. అక్కడిపరిసరాలపరిశుభ్రత,శానిటేషన్‌ను పరిశీలిం చారు. అయితే ఎటువంటి లోపాలు కనిపించలేదని అధికారులు స్పష్టం చేశారు. హాస్టల్లో ఉంటున్న ఏడుగురికి మాత్రమే డయేరియా రావడంపై బయటకు వెళ్లి ఆహారాన్ని సేవించరా?ఎక్కడతిన్నారు?వంటి అంశాలపై ఆరా తీస్తున్నారు.

**కమిషనర్ పరామర్శ...**డయేరియాతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జింబాబ్వే విద్యార్థినులను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు గురువారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేదని, వైద్యులు మెరుగైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. డయేరియాకు గల కారణాలను పరిశీలిస్తున్నామన్నారు. డయేరియాను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. ముఖ్యంగా కాచి చల్లార్చిన నీరు త్రాగడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎక్కడైనా డయేరియా పరిస్థితులు కనిపిస్తే కాకినాడ నగరపాలక సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4255 990 నెంబర్‌కు కాల్ చేయవచ్చునని కమిషనర్ సూచించారు. ఈ నెంబర్ 24 గంటలూ నిరంతరాయంగా పనిచేస్తుందన్నారు.

## కొణిజేటి రోశయ్యకు ఘననివాళి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి,ఆర్థిక వేత్త కొణిజేటి రోశయ్య ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మద్దుల సోమరాజు అన్నారు. గురువారం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద కొణిజేటి రోశయ్య 91 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.రోశయ్య విగ్రహానికి ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సోమరాజు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ఎటువంటి సమస్య అయిన పరిష్కరించగల చతురత కల్గిన నాయకుడు రోశయ్యఅన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా తమిళనాడు గవర్నరు గా ఏపీ అర్య వైశ్య మహాసభ అధ్యక్షునిగా సేవలు అందించి తిరుగులేని మనిషిగా ఎదిగారు అన్నారు. గంభీరం గా కనపడుతూ తనమాటల చతురత తో ఆటూ, పోట్లు ఎదుర్కొన్న స్థిత ప్రజ్ఞత గల నాయకుడు రోశయ్య అన్నారు.రోశయ్య చేపట్టిన ప్రతి పదవికి వన్నెతెచ్చారన్నారు.ఈ కార్య క్రమం లో మద్దుల సత్యనారాయణ, ఎంబీస్ ప్రసాద్, నాళం శ్రీను, తుమ్మలపల్లి రమేష్,కొల్లిపర శ్రీను, చక్కా శ్రీను,కొత్తమసు వాసు,వలివేటి ప్రసాద్, దేవత ప్రసాద్, కక్కిరాల సూరిబాబు,నూలు శ్రీను, వంకాయల శివ రామ కృష్ణ, పలుకూరి రామారావు, నాగుభంది గంగ రాజు, సత్యవరపు గురునాథ్, చక్కా గౌతమ్, కంచర్ల ప్రసాద్, పొన్నగంటి శేషగిరి, కాకి సూరిబాబు, పెరుమళ్ళ విశ్వేశ్వరరావు, తది తరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జూనోసిస్ డే కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా పశు వైద్య శాఖ అధికారి డా.టి.శ్రీనివాసరావు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జూలై 6వ తేదీన జూనోసిస్ డే పురస్కరించుకొని జిల్లా పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా రాజమహేంద్రవరం ఏరియా పశు వైద్యశాలలో నిర్వహించు జోనోసిస్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని జిల్లా పశువైద్యశాఖఅధికారి డా.టి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జంతువుల నుండి మనుష్యులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులుగా పిలుస్తారని,ఈవ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం జూలై 6వతేదీన ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. 1885వ సంవత్సరంలో జూలై 6వ తేదీన లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త పిచ్చికుక్క కరిచిన ఒక బాలునికి టీకా ఇచ్చి విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏట జూలై 6వ తేదీన ప్రపంచ జూనోసిస్ డేగా పాటించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మనుష్యులకు సంక్రమించే వ్యాధులలో 60 శాతం వ్యాధులు అనగా సుమారు 200 రకాల వ్యాధులకు జంతువులే మూల కారణమని, వాటి నుండి మానవాళి అందరినీ రక్షించు కోవడం మనందరి కర్తవ్యమని అన్నారు.జంతువుల నుండి మనుష్యులకు సంక్రమించే వ్యాధుల గురించి శాఖాధికారులు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమము నందు పెంపుడు జంతువులకు మరియు వాటితో దగ్గరగా మెలిగే జంతు యజమాను దారులకు, పశు సంవర్ధక శాఖ సిబ్బందికి, మున్సిపల్ వర్కర్లకు, జంతువధ శాలలో పని చేయు సిబ్బందికి మరియు జంతు ప్రేమికులు అందరికీ ఉచితంగా యాంటీరాబీస్ వ్యాధి నివారణ టీకాలువేయడంజరుగుతుందన్నారు.ఈ కార్యక్రమ ము రాజమహేంద్రవరం ఏరియా పశువైద్య శాల ప్రాంగణంలో 6తేదీ ఉదయం ఉదయం9 గంటల నుండి ప్రారంభమవు తుందని, కావున, ప్రజలుఈఅవకాశమును సద్వినియోగ చేసుకోవాల ని జిల్లా పశు సంవర్ధక శాఖఅధికారి టి శ్రీనివాసరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## "రోడ్డు ప్రమాదాల నివారణ"పై అవగాహన




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** గురువారం రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ నందు జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ బాబు న్యాయవాదులు, జిల్లా రవాణా శాఖ అధికారులు, పోలీసు అధికారులతో "రోడ్డు ప్రమాదాల నివారణ" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలుపాటించాలనిఅన్నారు.అతివేగం ప్రమాదకరమని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించి ఎవరు వాహనాలు నడపరాదుని హెల్మెట్,సీట్‌బెల్ట్‌ధరించకుండావాహనాలునడపడం ప్రమాదకరమని అన్నారు.

ఈ సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.రామ్ నారాయణ్, అస్సిస్టంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.రాధికా దేవి,బార్‌అసోసియేషన్ అధ్యక్షులు టి.వీరేంద్రనాథ్ , న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక బొమ్మూరు లో మహిళా ప్రాంగణం వద్ద నల్సా వారి "అక్రమ రవాణా బాధితులు మరియు వాణిజ్య పరమైన లైంగిక దోపిడీ బాధితుల పథకం, 2015" మరియు నల్సా వారి " బాధితులు నష్ట పరిహార పథకం, 2015" గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో ఐ.సి.డి.ఎస్ పి.డి కె. విజయ కుమారి , సి.డి.పి.ఒ ఐ.సి.డి.ఎస్ రాజానగరం నాగమణి , ప్రజ్వల ఎన్.జి. ఒ, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో ఘనంగా రంగా జయంతి





గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : వంగవీటి మోహనరంగా 77వ జయంతి వేడుకలను గొల్లప్రోలులో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన రంగా చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ అనంతరం గొల్లప్రోలు పట్టణ పరిధిలో పలు వీధుల గుండా పెద్ద ఎత్తున యువకులు రంగా ఫ్లెక్సీలు బ్యానర్లతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు రంగ అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తదనంతరం కొత్తపేటలో హనుమాన్ టెంపుల్ వద్ద రంగా అభిమానులు, కాపు సంఘం నాయకులు, యువకులు 108 కొబ్బరికాయలు కొట్టి రంగాపై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు. రంగా జయంతిని పురస్కరించుకుని యువకుల కోలాహలం, డీజే, తీన్మార్ వాయిద్యాల శబ్దాలు, పాటలతో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో గల పరిసర ప్రాంతాలలో సందడి వాతావరణం నెలకొంది. ఒకరిపై మరొకరు రంగులు పూసుకుంటూ యువకులు దివంగత నేత రంగా జయంతిని అత్యంత ఘనంగా జరుపుకొన్నారు. అంతకు ముందు రంగా జయంతిని పురస్కరించుకొని జనసేన నాయకుడు బలిరెడ్డి గంగబాబు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువకులు, కాపు నాయకులు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగబాబు మాట్లాడుతూ పేదవర్గాల అభ్యున్నతి కోసం రంగా చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. రంగా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గారపాటి గణేష్, వ్యాపారవేత్త తోట వీరబాబు, బలిరెడ్డి నాని, రౌతు వర్మ, కుర్రు మని కృష్ణ, గొంతిరెడ్డి గంగ, కుర్రు అప్పల నరసింహమూర్తి (పెత్తనం), సోమిశెట్టి నాగ సుబ్బారావు, ఈర్ల వాసు, పడాల ఏసుబాబు, రామిశెట్టి చంద్రరావు,అడపా అశోక్, పోతుల శ్రీను, యు.రాంబాబు, పి.మధు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో వాడవాడలా అల్లూరి 127వ జయంతి వేడుకలు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలు మన్య ప్రాంతమైన రాజవొమ్మంగి మండలంలో వాడవాడలా నిర్వహించారు. పోలీస్ స్టేషన్,ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు ఆధ్వర్యంలో గ్రామాలలో నాయకులు, యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ముందు, పాత పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై వెంకయ్య, పోలీస్ సిబ్బంది సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలానే తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ అల్లు సత్యనారాయణ ఆధ్వర్యంలో రెవిన్యూ సిబ్బంది నాయకులు సీతా రామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు హెచ్ఎం గోపాలకృష్ణ, స్వర్ణోత్సవ కమిటీ ఛైర్మన్ దంతులూరు శివ రామచంద్రరాజు, సిహెచ్ అప్పారావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు సీతారామరాజు నిలువెత్తువిగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలానే పెన్షనర్స్ కమ్యూనిటీ హాల్ నందు ఎన్ బి బి కృష్ణ నాగ వర్మ ఆధ్వర్యంలో సీతారామరాజు నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ ఎన్ సన్యాసినాయుడు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన హక్కులు కోసం, స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి అతి చిన్న వయసులోనే ప్రాణాలు అర్పించారని,ఆయనఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకొనియువత ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ అభివృద్ధికి తోడ్పాలన్నారు. శివ రామచంద్రరాజు తదితరులు సీతారామరాజు బ్రిటిష్ వారిపై చేసిన పోరాట పటిమలు వివరించారు.ఈ కార్యక్రమంలో వజ్రపు అప్పారావు, అబ్బాయి దొర, రాధాకృష్ణ మరిడి రాజు, మిరియాల చెంచయ్య, యెజ్జుకృష్ణ, పైడా రాజేశ్వరరావు, రామయ్య మ్మ ఉన్నారు.

## 'అల్లూరి' స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి





రంపచోడవరం,మేజర్‌న్యూస్ : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందడుగు వేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే శిరీష దేవి తదితరులు నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకుని రంపచోడవరం డివిజన్ ప్రధాన కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీమతి ఎం శిరీష దేవి, భర్త, తెలుగు యువత అధ్యక్షులు ఎం విజయబాస్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి పార్టీ కార్యాలయానికి చేరుకొని స్థానిక మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు , చిన్నం బాబు రమేష్ తో కలిసి అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే దంపతులకు మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కారం సురేష్ బాబు, అడబాల బాపిరాజు, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, గ్రామకమిటీ అధ్యక్షుడు దిండి జనార్దన్, నిరంజనీ దేవి, మరియు టీడీపీ జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. బహుమతులు పంపిణీ :రంపచోడవరం అంబేద్కర్ సెంటర్లోలో సామాజిక కార్యకర్త, అల్లూరి విగ్రహదాత దాస్యం భాస్కరరావు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దాస్యం భాస్కర్‌రావు అల్లూరికి మాల వేసి, అల్లూరి జీవిత చరిత్రపై ప్రసంగించారు. అల్లూరి జయంతి సందర్భంగా వివిధ పాఠశాలల్లో అల్లూరి జీవిత చరిత్రపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాచారచన పోటీలు నిర్వహించగా రంపచోడవరం ఎంపీపీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ దితీయ తృతీయ బహుమతులు సాధించారు. ప్రథమ బహుమతి జే.లక్ష్మీ ప్రసన్న, ద్వితీయ బహుమతి వై.వెంకట దుర్గాపార్వతి, తృతీయ బహుమతి కె.దుర్గమ్మ సాధించారు. వారికి షిల్డ్ పంపిణీ కార్యక్రమం డాక్టర్ దాస్యం భాస్కర్‌రావు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు సంకురు పెంటమ్మ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మట్ల కృష్ణారెడ్డి, పాస్టర్ విశాల్, ఎస్.ఎస్.ఎఫ్. సంయోజక్ గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి, గాలింక శేఖర్, బాలబాలికలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన కందులకు ఘనసత్కారం



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించి రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలు, సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కందుల దుర్గేష్, ఏడవసారి శాసనసభ లో యధావిధిగా కాలు మోపిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి, తొలిసారిగా విజయ దుందుభి మ్రోగించి శాసనసభకు వెళ్ళిన ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను గోదావరి కల్చరల్ అసోసియేషన్, మరియు రాకా సంస్తల కార్యవర్గ సభ్యులు వారివారి నివాసాలకు వెళ్లి పూలమాలలతో, దుశ్శాలువా, మెమెంటోలతో సత్కరించారు. గత ప్రభుత్వం అన్ని వర్గాలనూ ఇబ్బందులకు గురి చేసిందని ప్రస్తుత కూటమి అధికారంలో ప్రతి ఒక్కరూ ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో "రాకా" రమణ, యర్రమోతు ధర్మరాజు, గ్రంధి జగన్నాథం, సూరపరెడ్డి తాతారావు, పుసులూరి శేషు కుమార్, తిరుమల క్రిష్ణ మోహన్,ముడెడ్ల రమేష్, అప్పన నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు, సాంకేతిక,కళా రంగాల్ల మీరు చేయు చేయు కార్యక్రమాల ద్వారా సమాజానికి ఎంతో సేవ చేస్తున్న మీ సేవలు మరింతగా ముందుకు తీసుకు వెళ్ళాలని అందుకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారని తెలియజేశారు.

## విప్లవవీరుడు అల్లూరికి ఘననివాళి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** బూరుగుపూడి గ్రామంలో మన్యం వీరుడు స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మరియు వంగవీటి రంగా 77వ జయంతి సందర్భంగా, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి వంగవీటి రంగా 127 వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టిన జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో కర్నాకుల సూరిబాబు, రామిశేట్ రాజు, పాఠంశెట్టి రమేష్, పులి శ్రీనివాస్, మాదారపు వీరబాబు, మేక వీరబాబు, పబ్బిరెడ్డి మణికంఠ, పాలెంబాబి, బూరుగుపూడి పెద్దలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విప్లవ వీరుడు అల్లూరి 127వ జయంతి



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ఏపీ గురుకుల పాఠశాల నందు ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సీతారామరాజు 127 వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీతారామరాజు మన్య ప్రాంతాన్ని వేదికగా చేసుకొని బ్రిటీష్ వారి అరాచకాలకు దుర్మార్గపు చర్యలకు గిరిజనులు బలైపోతున్న నేపథ్యంలో గిరిజనుల్లో ఉత్సాహాన్ని నింపి బ్రిటిష్ వారితో పోరాడి అమాయక గిరిజనులను ఆదుకోవడానికిప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజని అటువంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలని ప్రతి ఒక్కరు ధైర్యసాహసాలతో ముందుకు సాగాలని విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కువైట్ అగ్ని ప్రమాద బాధితులకు మరొక ఐదు లక్షలు చెక్కులు పంపిణీ




**పెరవలి, మేజర్ న్యూస్ :** ఇటీవల కువైట్ లో జరిగినఅగ్నిప్రమాదంలో చనిపోయిన తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన మీసాల ఈశ్వరుడు కుటుంబానికి మరొక ఐదు లక్షలు, ఖండవల్లి గ్రామానికి చెందిన మొల్లేటిసత్యనారాయణ కుటుంబానికి మరొక ఐదు లక్షల రూపాయల చెక్కులు జూలై నాలుగో తేదీ గురువారం రాజమండ్రిలో రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ రాజమండ్రి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి పెరవలి మండల తాసిల్దార్ సుధ సమక్షంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జూలై 4 వ తేదీ గురువారం రాజమండ్రిలో పుష్కర్ ఘాట్ వద్ద జరిగిన కార్యక్రమంలో అందజేయడం జరిగింది. దీంతో లోగడ 5 లక్షలు ఇప్పుడు ఐదు లక్షలు మొత్తం ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు అందజేయడం జరిగిందని పెరవలి ఎమ్మార్వో డి సుధ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరప్పాడు విఆర్వో పాలపర్తి వెంకటేశ్వరరావు ఆర్ఐ పావనితదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే సహించేది లేదు -ఎస్ఐ వెంకయ్య



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మైనర్ బాలురకు వాహనాలు ఇస్తే సహించేది లేదని తల్లిదండ్రులు, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజవొమ్మంగి ఎస్సై ఎస్ వెంకయ్య హెచ్చరించారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా వాహన తనిఖీలు చేపట్టారు. నర్సీపట్నం నుండి ఏలేశ్వరం వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు జరిమానా విధించారు. మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సీఐ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది.

## కోనకార్పస్ చెట్టులను తొలగించి వాటి స్థానంలో

# ప్రాణ వాయువు విడుదల చేసే మొక్కలు

### - అధికారులు చర్యలు చేపట్టాలన్న జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ పట్టణంలో పర్యావరణానికి హాని కలిగించే కోనకార్పస్ చెట్టులను తొలగించి వాటి స్థానంలో ప్రాణ వాయువు విడుదల చేసే మొక్కలు నాటేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో కోనకార్పస్ చెట్టుల తొలగింపు, ఫ్లెక్సీలు లేని స్ట్రీట్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్, హార్టీకల్చర్, అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. కాకినాడ పట్టణ పరిధిలో కోనకార్పస్ చెట్టుల తొలగింపు, వాటి స్థానంలో ఆక్సిజన్ విడుదల చేసే మొక్కలు నాటడం, ఫ్లెక్సీలు లేని స్ట్రీట్ తీర్చదిద్దేందుకు చేపట్టాల్సి చర్యలపై జిల్లా కలెక్టర్ఈసందర్భంగా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గుపులుసు వాయువు అధికంగా విడుదలచేసేకోనాకర్పస్‌తొలిగించి, ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కాకినాడ పట్టణం పరిధిలో సుమారుగా 4,602 కోనకార్పస్ చెట్టు గుర్తించినట్లు మున్సిపల్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.



తొలిదశ కింద కాకినాడ పట్టణ పార్కుల్లో ఉన్న కోనాకర్పస్ చెట్టును తొలగించాలన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారులను సమన్వయం చేసుకుని తొలగించిన చెట్ల స్థానంలో వెంటనే ఆక్సిజన్ విడుదల చేసే మొక్కలు నాటేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయాలన ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా కాకినాడ పట్టణంలో ఏ వీధిలో చూసిన ఫ్లెక్సీలతో నిండిపోయాన్నారు. ఫ్లెక్సీలు లేని స్ట్రీట్‌గా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా తొలుత కాకినాడ బానుగుడి జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు వున్న ఫ్లెక్సీలు తొలిగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని



ఆయన తెలిపారు. భానుగుడి జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు వున్న ఫ్లెక్సీలు పెట్టినవారికి సమాచారం అందించి, వాటిని తొలిగించేందుకు వచ్చే సోమవారం వరకు అవకాశం ఇవ్వాలన్నారు. గడువులోగా తొలగించని ఫ్లెక్సీలను మంగళవారం జూలై 9న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలిగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో కాకినాడ కమిషనర్ జె.వెంకటరావు, టౌన్ ప్లానింగ్ అధికారి కె.హరిదాస్, హర్టికల్చర్ ఏడి టీవీ.సరీల్, కాకినాడ సోషల్ ఫారెస్ట్ ఎఫ్ఆర్వోబి.పద్మజ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** కొవ్వూరు పట్టణ పరిధిలోని కృష్ణారావు చెరువు నుండి గుత్త వారి చెరువు వరకు ఉన్న ఒకటి పాయింట్ ఎన్ని కిలోమీటర్ల రోడ్డునుపదిలక్షల రూపాయలతో రోడ్డు మరమ్మతు పనులను గురువారం ఎమ్మెల్యేముప్పిడివెంకటేశ్వరరావు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో నివాసయోగం కాని స్థలాలను పంచిపెట్టారని అవి చిన్నపాటి వర్షానికి నీటితో మునిగిపోతున్నాయిఅన్నారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం కాలనీలోఅన్నిమౌలికసదుపాయాలు కల్పిస్తామని అన్నారు. పట్టణంలోని అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా మున్సిపల్ అధికారులతో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ పి.కిషోర్, చైర్పర్సన్ భావన రత్నకుమారి, మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ, ఎండి బహదూర్,డేగల రాము, గంగ మల్ల స్వామి, పోలిశెట్టి శివ, కే.నవ్య, ఎలమంచిలి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళులు




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** బ్రిటిషువారిని ఎదురొడ్డి పోరాడి అసువులు బాసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకి అభిమానులు ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రం ఆత్రేయపురంలో గురువారం రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి, అల్లూరి సీతారామరాజు పార్క్ వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షుడు వెంకటరాజు (గబ్బర్ సింగ్) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ తన పోరాట పట్టిమ ద్వారా పలువురికి దేశభక్తిని చాటి చెప్పి బ్రిటిష్ దొరల గుండెల్లో నిద్రించిన మహోన్నత వ్యక్తి, విప్లవవీరుడు మన అల్లూరి సీతారామరాజు అని అన్నారు. మండల పరిధిలోని పులిదిండి, ఉచ్చిలి, తాడిపూడి, వసంతవాడ, ర్యాలి, మెర్లపాలెం తదితర గ్రామాల్లో పలువురు నాయకులు, అభిమానులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదునూరి సోమ రాజు, సుబ్బరాజు, అప్పలరాజు, శ్రీనివాసరాజు, గాదిరాజు ప్రసాదరాజు, వేగేష్ణ ప్రసాదరాజు, చిలువూరి లక్ష్మీపతి రాజు, మంతెన ఆనందరాజు తదితరులు ఉన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి అన్నదాన భవన నిర్మాణానికి గురువారం గుంటూరుకు చెందిన బొమ్మిడాల వెంకట శ్రీకోటి రత్నం, సత్య లావణ్య దంపతులు రూ.50,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామి వారి దర్శనం చేయించారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## గిరిజన మత్స్యకారులకు అవగాహన సదస్సు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజన మత్స్యకారులకు అవగాహన సదస్సు రంపచోడవరం (పందిరి మామిడి) మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం నిర్వహించారు. దేవీపట్నం మండలం నేలకోట గిరిజన మత్స్యకార సంఘాన్ని ఫిష్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌గా మార్చుటకు నేలకోట సంఘ సభ్యులకు అవగాహన సదస్సు, ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ మత్స్యకార సహకార సంఘాలవారికి యాజమాన్య పద్ధతులలో చేపల పెంపకం, సొసైటీల రికార్డుల నిర్వహణ, గోదావరినదిలో చేపలు వేట చేసుకొనే గిరిజన మత్స్యకారులకు నిమయ నిబంధనలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ ను, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సిహెచ్ రమేష్ ను గిరిజన మత్స్యకారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘాల సభ్యులు, వి.ఎఫ్.ఎస్. కె.బాలాజీ. కె.సత్యవేణి, జె.సత్యవతి, డి.శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామరాజు ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం

### - జిల్లా కలెక్టర్ షాన్ మోహన్






**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్య సాహసాలు వెలకట్టలేనివి, ఆయన అందించిన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం నిలుస్తుందుందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పేర్కొన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతోస్సవం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమం, సీతారామరాజు స్మారక కళా వేదిక ఆధ్వర్యంలో కాకినాడ నాగమల్లితోట జంక్షన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ కమిషనర్ జె.వెంకటరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగిలించడంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రముఖ పాత్ర పోషించారన్నారు. భారతదేశంలో బ్రిటీష్ వారు చేస్తున్న దోపిడిపై గిరిజన ప్రజలకు చైతన్యం కలిగిచడంలో విశేష కృషి చేసిన సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. గిరిజన ప్రజలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరు ఆయన ధైర్య సాహసాలను, సేవలను గుర్తుపెట్టుకుని అందరిలో ఆయన స్ఫూర్తిని నింపేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కోరారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ జేడీ డీవీ రమణమూర్తి, డీటీడబ్ల్యూవో ఎం.విజయశాంతి, పశుసంవర్ధకశాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు, బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, సెట్రాజ్ సీఈవో ఎవీఎస్ఎన్.మూర్తి, అల్లూరి సీతారామరాజు స్మారక కళా వేదిక ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధులకు దోహదం చేసే నైపుణ్య శిక్షణ విద్యార్థులకు అందించాలి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఉన్నత ప్రమాణాలతో కూడిన భోదన, ఉత్తమ ఉపాధులకు దోహదం చేసే నైపుణ్య శిక్షణ విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఉన్నత, సాంకేతిక విద్యాధికారులను కోరారు. గురువారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఇంటర్మీడియేట్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలో బోధన, సదుపాయాలు, సమస్యలపై సదరు శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి, రాష్ట్రానికి మంచి నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించేలా ఉన్నత విద్యాబోధన ఉండాలని సూచించారు. యువతకు మెరుగైన, విస్తృతమైన ఉపాధి అవకాశాలను అందించేందుకు సేవా, పరిశ్రమల రంగాలు కోరుకుంటున్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు ఆధ్యయనం చేసి వాటిపై శిక్షణలను ఉన్నత విద్యలో పొందుపరచాలని ఆయన కోరారు. ఉన్నత విద్యా కళాశాలల సమస్యలను సమీక్షిస్తూ అచ్చంపేటలోని ఎంఎస్ఎన్ పిజి ఎక్స్ టెన్షన్ సెంటర్ (అక్కూ)లో గ్రీన్ బెల్ట్‌కు నిర్ధేశించిన భూములు ఆక్రమణకు గురైనట్లు సెంటర్ ప్రిన్సిపాల్ తెలిపిన అంశంపై సర్వే చేయించి తగు చర్యలు చేపడతమాని కలెక్టర్ తెలిపారు. ఎన్.హెచ్.216 విస్తరణ కొరకు సేకరించిన పిజి సెంటర్ భూములకు పరిహారం చెల్లింపు గురించి ఎన్.హెచ్. అధికారులను కోరతామని తెలిపారు. ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణతా ఫలితాల్లో గత సంవత్సరం రాష్ట్ర సగటు 80 శాతం ఉండగా, జిల్లాలో కేవలం 71 శాతం ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసారు. మంచి ఫలితాల సాధనలో ఏఏ కళాశాలలు వెనుకబడుతున్నాయో విశ్లేషించేందుకు గడచిన 5 విద్యాసంవత్సరాల్లో జిల్లాలోని కళాశాల వారిగా సాధించిన ఫలితాల వివరాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారిని ఆదేశించారు. పిఠాపురం, ఏలేశ్వరం డిగ్రీ కళాశాలల భవనాల నిర్మాణానికి స్థలం అందుబాటులో ఉన్నందున, అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. పిఆర్ డిగ్రీ కళాశాల గేట్ వద్ద ఈట్ స్ట్రీట్ నిర్వహణ వల్ల అసౌకర్యంగా ఉందని ప్రిన్సిపాల్ తెలియజేయగా, ఈ అంశంపై మున్సిపల్ అధికారులతో చర్చించి తగు నిర్ణయం గైకొంటామని, ప్రత్యామ్నాయంగా జిల్లా పరిషత్ కార్యాలయం వైపున ఉన్న గేట్ వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇండస్ట్రియల్ రిక్వైర్ మెంట్ కనుగుణమైన కోర్సులను నిర్వహించాలని, ఆయా అంశాల్లో ప్రావీణ్యత కలిగిన ఫాకల్టీని నియమించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు ప్లేస్ మెంట్ కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాలెజియేట్ విద్యాధికారి, పిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.వి.తిరుపాణ్యం, ఇంటర్మీడియేట్ విద్యాధికారి జి.జి.కె.నూకరాజు, సాంకేతిక విద్య శాఖ ఓఎస్డి డి.ఎస్.వి.ఎఎస్.ప్రసాద్, అక్కూ ఎంఎస్ఎన్ పిజి సెంటర్ ప్రిన్సిపాల్ ప్రశాంతిశ్రీ పాల్గొన్నారు.

## ధైర్యానికి, త్యాగానికి ప్రతీక అల్లూరి సీతారామరాజు

### - భారత స్వాతంత్ర్య తొలి రోజుల్లో ఆయన శౌర్యం, నాయకత్వం స్ఫూర్తిదాయకం
### - డీఎంహెచ్వో డాక్టర్ వెంకటేశ్వరరావు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ధైర్యానికి, త్యాగానికి ప్రతీక అల్లూరి సీతారామరాజు అని, భారత స్వాతంత్ర్య ఉద్యమ తొలి రోజుల్లో ఆయన శౌర్యం, నాయకత్వం మనకు స్ఫూర్తిదాయకమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డా. కే వెంకటేశ్వరరావు అన్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు నిజమైన స్వాతంత్ర్య సమరయోధుడు, ధైర్యానికి, త్యాగానికి ప్రతీక, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన శౌర్యం, నాయకత్వ స్ఫూర్తి ఆదర్శమన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపర్డెంట్ కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఆయన వారసత్వాన్ని గౌరవిద్దాం అని మన కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకోవాలని జాతీయ నాయకుల అందరికంటే ఎక్కవగా సాయుధ పోరాటం చేసారని చిన్న వయస్సులోనే బ్రిటష్ వారి తుపాకీ గుళ్లకు బలి అయినారాని ఇలాటి వారి వల్లనే మనకు దేశ స్వాతంత్ర్యం పొందగలిగమని తెలియ చేయారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డా. శ్రీనివాస్, డిప్యూటీ డెమో సత్య కుమార్ నల్లూరి, ప్రోగ్రాం ఆఫీసర్లు ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాటరిలో జిల్లాకు చెందిన రైతులకు వెండి బహుమతులు




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఏపి మార్క్ ఫెడ్ ఈస్ట్ గోదావరి తూర్పు గోదావరి జిల్లా 2023-24 రబీసీజన్‌లో కోరమాండల్ ఇంటర్నేషనల్ నిర్వహించిన రైతుసంబరాలుద్వారాఎరువులు కొనుగోలు చేసిన రైతులకు లాటరీ పద్ధతిలో బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో బిక్కవోలు మండలం కాపవరంకి చెందిన జమ్ము కృష్ణ, నల్లజర్ల మండలం అనంతపల్లికి చెందిన పేరబత్తుల సతీష్‌కి 50 గ్రాముల చొప్పున వెండి అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లాటరిలో రైతులకు వెండి బహుమతులు ఏ.పి మార్క్ ఫెడ్ ఈస్ట్ గోదావరి తూర్పు గోదావరిజిల్లా2023-24 రబీసీజన్‌లో కోరమాండల్ ఇంటర్నేషనల్ నిర్వహించిన రైతు సంబరాలు ద్వారా ఎరువులు కొనుగుల చేసిన రైతులకు లాటరీ పద్ధతిలో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం కాపవరంకి చెందిన జమ్ము కృష్ణ , నల్లజర్ల మండలం అనంతపల్లికి చెందిన పేరాబత్తుల సతీష్ గారికి 50 గ్రాముల వెండి అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, మార్క్ఫ్ జిల్లా మేనేజర్ డి.ప్రతాప్,కో రోమండల్ సీనియర్ మేనేజర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు మరియు పెద్దాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు), పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, జనసేన కౌన్సిలర్ ఓబిలిశెట్టి నూకరత్నం గణేష్, జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, ఎన్‌డిఎ కూటమి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్:** ఏలేశ్వరంవినోద్‌మిత్రా నగర్లో,మండలం లోని లింగంపర్తి గ్రామంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను సిపిఎంఎల్ వినోద్ మిత్రా పార్టీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు నాయకత్వంలో వినోద్ మిత్రా పార్టీ సభ్యులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మిత్రా పార్టీ సభ్యులు మాట్లాడుతూ బ్రిటిష్ తెల్ల దొరలను దడ దడ లాడించిన మహోన్నత వ్యక్తి అల్లూరి అనివారుఅన్నారు. అంతేకాకుండా అల్లూరి సీతారామరాజు అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వలస దోపిడీ ద్రోహులను భారతీయుల బానిస విముక్తికై మన్యం ఉద్యమాన్ని ఉధృతం చేసిఅతితక్కువ కాలంలో తెల్లదొరలను నిద్ర లేకుండా చేసిన గొప్ప విప్లవ యోధుడని, తెల్లదొరలు మన దేశం వదిలిపోయిన నల్ల దొరల చేతుల్లో గ్రామ పెత్తందారుల పాలకవర్గ చేతుల్లో పేద ప్రజలు ఇంకా వేధింపులకు గురి అవుతూనే ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గండేటి నాగమణి,కందుల వరలక్ష్మి,గుమ్మడి పాదాలమ్మ, కాకర నాగమణి, కోన గంగాధర్,కందుల కాంతి కుమార్, కోనాపు వరలక్ష్మి, కొంతం రాజు,గునాపు సాయి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
శుక్రవారం,
5 జులై 2024




## కాంట్రాక్టర్లను ఇబ్బందిపాలు చేశాడు

- ఔట్సోర్సింగ్ ప్రమోద్‌ను తొలగించాలి
- పంచాయితీరాజ్ ఈఈకి కాంట్రాక్టర్లు అసోసియేషన్ ఫిర్యాదు

**అమలాపురం, మేజర్ న్యూస్ :** పంచాయతీరాజ్‌లో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ డిఈ రాజ్‌కుమార్ సహకారంతో జెటిఓగా పనిచేస్తూ తమను ఇబ్బందిపాలు చేసిన ప్రమోద్ కుమార్‌ను వెంటనే తొలగించాలని పంచాయతీరాజ్ ఈఈ కి పలువురు కాంట్రాక్టర్లు ఫిర్యాదు చేసారు. వైసీపీ హయాంలో చక్రం తిప్పుతూ క్రింద స్థాయి ఉద్యోగులను సైతం ఇబ్బందులకు పాలు చేశాడని వారు ఆరోపిస్తున్నారు. ఇదే విషయాన్ని అమలాపురం శాసనసభ్యులు అయితబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబుల దృష్టికి తీసుకువెళ్లారు. అతనిపై దర్యాప్తు చేసి తగు చర్యలకు సిఫార్సు చేస్తామని వారు చెప్పినట్లు కాంట్రాక్టర్స్ తెలిపారు.

## జోషఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ప్రతీఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం కోసం జాగ్రత్తలు పాటించాలని జోషఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు, మాజీ ఇండియన్ నేవీ అధికారి యు.జీవరత్నం అన్నారు. కె.పెదపూడిలో జోషఫ్ మినిస్ట్రీస్ వద్ద పాస్టర్ జీవరత్నం ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లవరం సిలోయమి ఐ కేర్ వైద్యులు వి.ప్రభాకర్ ఆధ్వర్యంలో 45 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 10 మందికి కంటి ఆపరేషన్ చేయాల్సి ఉందని, వీరిని రాజమహేంద్రవరం పరమహంస కంటి ఆసుపత్రికి ఈ నెల 10న పంపనున్నట్లు ప్రభాకర్ తెలిపారు. వైద్యురాలు గ్రేస్ ఆధ్వర్యంలో 100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మినిస్ట్రీస్ సంఘ పెద్దలు, సంఘస్తుల పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు 'అల్లూరి' సేవలు మరువలేనివి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** భారతదేశంలో స్వాతంత్రం కోసం బ్రిటిష్‌వారిపై పోరాటం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజును గుర్తుంచుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశం హాలులో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొనిఅల్లూరిసీతారామరాజు చిత్రపటాని కి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పుష్పాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ బ్రిటిష్‌వారిని భారతదేశం నుండి తరిమివేసే విధంగా గిరిజనుల సహాయంతో పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజును దేశ ప్రజలంతా గుర్తుంచుకునే బాధ్యత ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు ఎక్కువగా గిరిజన ప్రాంతంలోనే ఉండి బ్రిటిష్‌వారిపై పోరాటం చేయుటకు ఈ ప్రాంత గిరిజనులతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.బ్రిటిష్‌కాలంలోఈ ప్రాంత పోలీస్‌స్టేషన్లపై అల్లూరి సీతారామరాజు దాడి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు ఈ ప్రాంత గిరిజనులతో మమేకమై వారు పెట్టే ఆహారం తీసుకుంటూ బ్రిటిష్‌వారిని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుఅని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జులై 4వ తేదీ 1897 సంవత్సరంలో జన్మించారని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్‌వారిపై పోరాటం చేసినందకు ఆయన్ని గుర్తించుకునే విధంగాఈజిల్లాకిఅల్లూరిసీతారామరాజుజిల్లా నామ



కరణం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్ రాజ్ పుష్పాలతో నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ సూపరింటెండెంట్ బి.కిషోర్, చక్రధర్,కె.రాజారెడ్డి,కె.దయానంద్,గురుకుల సెల్ నాగేంద్ర, సి.హెచ్. సోమిరెడ్డి,పి.లక్ష్మీరెడ్డి,ఎంపిహెచ్ఓపీటర్‌తదితరులు పాల్గొన్నా రు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో :విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఏటా జరుపుకునే బాధ్యత మన అందరిపై ఉందని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానికసబ్ కలెక్టర్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి సబ్ కలెక్టర్ నివాళులర్పించారు. ఈ



సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంత గిరిజనులతో కలిసిమెలిసి జీవించి బ్రిటిష్‌వారిపై భారత స్వాతంత్రం కోసం విప్లవ పోరాటాలు చేసిన అల్లూరి సీతారామరాజును ఏజెన్సీ ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజనులతో పోలీస్ స్టేషన్‌లపై దండెత్తడం జరిగిందని ఆయన తెలిపారు. బ్రిటిష్‌వారిపై దండెత్తడం కోసం ఈ ప్రాంతంలోని గిరిజనులతో సభలు సమావేశాలు ఆనాడు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.అదేవిధంగా అల్లూరి సీతారామరాజుజయంతిని పురస్కరించుకొని కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, డిప్యూటీ తాసిల్దార్లు సుబ్బారావు, శివ, శ్రీధర్, సరిత, పాలుబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించిన ఎంపీ ఉదయ శ్రీనివాస్




**కాకినాడ,మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంకాకినాడలోసాంబమూర్తి నగర్‌లో గల ఈఎస్ఐ ఆసుపత్రిని గురువారం కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సందర్శించారు. తొలుత ఆయన ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశమై రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన ఆసుపత్రి సూపరిండెంట్ డా. కె.శ్రీనివాసరావుతో కలిసి ఆసుపత్రిలో మెడికల్ వార్డులు, వైద్యుల ఛాంబర్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లు పైనే వెచ్చించి కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా అత్యాధునిక హంగులతో ఆసుపత్రిని నిర్మించడం జరిగిందన్నారు. అతి త్వరలో పూర్తిస్థాయి సేవలతో ఆసుపత్రి రానుందని, భవిష్యత్తులో ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ డా.కె.శ్రీనివాసరావు,డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ సమీర్ సౌరవ్ పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగా జయంతి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** నేటి యువత వంగవీటి మోహన రంగా ఆశయాలకు అనుగుణంగా వాటి సాధనలో యువత నడుచుకోవాలని నాయకులు గణపతి వీరరాఘవులు, కొర్లపాటి గోపి, బొంతు పెదబాబు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూలు ఎదురుగా రంగా 77వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. రంగా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో నాయకులు ముత్తాబత్తుల ప్రశాంత్, దొమ్మేటి సాయికృష్ణ, మైపాల తాతాజీ, కొర్లపాటి వెంకటేశ్వరరావు, దొమ్మేటి రామారావు, సూదాబత్తుల రవి, పత్తి దత్తుడు, అరిగెల నాని, రవణం రాము, అరిగెల కళ్యాణ్, రవణం విజయ్, సూదాబత్తుల రమేష్, కుంపట్ల నాయుడు, బోనగిరి భూషణం, మహిపాల నానాజీ, వీరా సతీష్ తదితరులు పాల్గొన్నారు. మాచవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని స్థానిక నాయకులు ఆవిష్కరించారు.

## పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న శాఖల్లో ప్రక్షళన చేయాలి

- కాపు రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు త్సవటపల్లి నాగభూషణం
- జీతాలు తీసుకోకుండా ప్రజాసేవకు అంకితమయ్యారంటూ హర్షం




**అమలాపురం, మేజర్‌న్యూస్ :** పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పలు శాఖల్లో పూర్తి ప్రక్షాళన చేయాలని, బదిలీల విషయంలో కూడా కుల, మత బేధాలు లేకుండా పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షించాలనికాపు రిజర్వేషన్ పోరాటసమితిసీనియర్‌నాయకులుత్సవటపల్లి నాగ భూషణం కోరారు.కాట్రేనికోన మండలం చెయ్యేరులో గురువారం ఆయన గృహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టాలని కోరారు. గత ప్రభుత్వాల్లో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ వర్కుల్లో 50 శాతం కమీషను రూపంలో అధికారులు, నాయకుల జేబుల్లోకి పోతున్నదని, అధికారులనుంచి ప్రతీ సంవత్సరం ప్రోప్రర్టీ రిటర్న్స్ చూపిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీతాలకు పనిచేసే చర్యలు తీసుకోవాలన్నారు. దీనిలో భాగంగా ఏవిధమైన పక్షపాతం, కులాలకు అతీతంగా పారదర్శకంగా ఎవరిశాఖల్లో వాళ్లు బదిలీల విషయంలో ఎటువంటి పైరవీలు తావివ్వకుండా చర్యలు చేపట్టాలన్నారు. గత ప్రభుత్వంలో చాలా ప్రాముఖ్యమైన శాఖల్లో వారి వారి కులాల ఉద్యోగులను నియమించుకుని అధికారపక్ష కార్యకర్తలుగా వ్యవహరించారని, ఈ ప్రజాప్రభుత్వంలో ఈ విధానాన్ని స్వస్తి పలికి నిజమైన ప్రజాప్రభుత్వంగా సేవలందించాలని సూచించారు.

జీతభత్యాలు లేకుండా ప్రజాసేవ పట్లా హర్షం..రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తరపున ప్రధాన భూమిక పోషించి ప్రజాప్రభుత్వ స్థాపనకు ఎనలేని కృషిచేశారని త్సవటపల్లి నాగభూషనం ప్రశంసించారు. పిఠాపురం నియోజకవర్గంనుంచి అత్యధిక మెజార్టీ సాధించడంతోపాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం శుభపరిణామమన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున నెలవారీ జీతభత్యాలు తీసుకోకుండా తన ప్రజలు ఇచ్చిన బాధ్యతను ఎంతో హుందాగా వ్యవహరిస్తూ తన ఆధీనంలో ఉన్న శాఖల నిర్వహణకు అత్యధిక సమయం కేటాయించి పనిచేయడం హర్షణీయం అన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాల నాయకుడు వంగవీటి మోహనరంగా



**పెరవలి,మేజర్‌న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాల జన హృదయ నేత వంగవీటి మోహనరంగా అని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వంగవీటి మోహన రంగా 77 వ జయంతి సందర్భంగా జూలై 4వ తేదీ గురువారం రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామంలో నిడదవోలు నరసాపురం రహదారి ప్రక్కన ఉన్న శ్రీ వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా యువత పెద్ద ఎత్తున బాణసంచ కాల్చి భారీ మోటార్ సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణచందు తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పెప్పర రవికుమార్ మూడు పార్టీలకు చెందిన నాయకులు బూరుగుపల్లి శ్రీనివాస్ వాకలపూడి వీర్రాజు ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ కొమ్మిశెట్టి కృష్ణారావు బూరుగుపల్లి రాజు కోలా సీతయ్య నాయుడు ఆలం సుబ్బారావు తోట సురేష్ దుర్గారావు నందిప శ్రీనివాస చక్రవర్తి వీరమల్ల శ్రీను పాపాడి తదితర నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## హెలీపోర్టు వినియోగంలోకి వచ్చేలా చర్యలు

- కమిషనర్ జె.వెంకటరావు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ బీచ్‌రోడ్డులో రూ.3.5 కోట్ల వ్యయంతో నిర్మించిన హెలీపోర్టు వినియోగంలోకి వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కాకినాడ స్మార్ట్ సిటీ సీఈవో, ఎండి, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు అధికారులకు సూచించారు. గురువారం ఆయన బీచ్‌రోడ్డులో స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించిన హెలీపోర్టును సందర్శించారు. అక్కడ రెండు హెలీ ప్యాడ్‌లు, భవనంతోపాటు పలు సౌకర్యాలు కల్పించామని, ఈ హెలీ పోర్టును ఏ విధంగా వినియోగంలోకి తీసుకురావాలనే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

## భారతీయ జనతా యువమోర్చా నిరసన కార్యక్రమం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ అధ్యక్షతన పార్లమెంటులో రాహుల్ గాంధీ హిందువులపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేసినటువంటి వ్యాఖ్యలను భారతీయ జనతా యువ మోర్చా తీవ్రంగా ఖండిస్తుందని, హిందూ సమాజం మనోభావాలు దెబ్బతినే విధంగా చేసినటువంటి వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మోక వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్.వి. నాయుడు, ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వెంకటేశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి కాలబత్తుల చిన్నారి, జిల్లా ఉపాధ్యక్షులు దూరి రాజేష్, జిల్లా కార్యదర్శి రేకాడి సత్యనారాయణ వర్మ, నారి శక్తి రాష్ట్ర కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవదాసు నాగార్జున ప్రసాద్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశిన ఫణీంద్ర, గనిశెట్టి అరవింద్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు జగతా శాంతి, మహిళా నాయకురాలు దొంగ భవాని, అమలాపురం పట్టణ అధ్యక్షులు వెంపరాల భాస్కరశాస్త్రి, ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, అమలాపురం రూరల్ మండలం అధ్యక్షులు గుమ్మల్ల రెడ్డి నాయుడు, ప్రధాన కార్యదర్శి దేగల వెంకటరామన్, ఉప్పలగుప్తం మండల అధ్యక్షుడు నల్ల సత్తిబాబు, అల్లవరం మండల ప్రధాన కార్యదర్శి గుడాల పుల్లయ్య శెట్టి, కట్టా నారాయణమూర్తి, అంబాజీపేట మండల అధ్యక్షుడు కముజు శ్రీనివాస్, యువ మోర్చా అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి సోరపల్లి శివ, బచ్చు ప్రభాకర్, యువ మోర్చా నాయకులు గణాల సాయి, కొప్పాడి రామకృష్ణ, ఏడుకొండలు, అల్లు అజయ్, కొత్తపల్లి వంశీ, ధనుంజయ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారాములు జయంతి



**కాకినాడ,మేజర్‌న్యూస్:** సహకాగ్రంథాలయం రామకృష్ణారావుపేటలో గురువారం మన్యం వీరుడు అల్లూరి సీతారాములు జయంతి కార్యక్రమం ఘనంగా చేయడం జరిగినది. లైబ్రేరియన్ కె.రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వీ రత్న మాస్టారు వచ్చి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసిఘననివాళిఅర్పించారు.ఈసందర్భంగా సీతారామ రాజు గురించి కొన్ని సందేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హామీ

- కమిషనర్ జే.వెంకటరావు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థలో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు చెప్పారు. ఆయన మున్సిపల్ సుపీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులతో గురువారం సమావేశమయ్యారు. ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్ కార్యాలయాల్లో టాయిలెట్స్ అభివృద్ధి, స్టేషనరీ అవసరాలు, కంప్యూటర్, ప్రింటర్లు మరమ్మతుల తదితర సమస్యలను ఉద్యోగ సంఘ ప్రతినిధులు కమిషనర్ వద్దకు తీసుకువెళ్ళారు. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ వీరికి హామీ ఇచ్చారు. సమావేశంలో మేనేజర్ కర్రి సత్యనారాయణ, అసోసియేషన్ కార్యదర్శి జాన్ ఫాల్, కార్యవర్గ సభ్యులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌతులపూడిలో బంద్ విజయవంతం



**రౌతులపూడి,మేజర్‌న్యూస్:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు రౌతుల పూడిలో బంద్ విజయవంతంగా గురువారం నిర్వహించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.వరహాలు మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దు చేయాలని దేశవ్యాప్త విద్యా ఐక్య సంఘాల పిలుపుమేరకు బంద్ నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన నీటి పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుండి 30 లక్షల రూపాయలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెప్తున్న కేంద్ర ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మాణ ప్రవేశపెట్టారు.కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీట్ పరీక్ష పైన ఏమాత్రం కూడా మాట్లాడడం లేదు.తక్షణమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షను నిర్వహించిన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే చనిపోయిన విద్యార్థి కుటుంబాలను కోటి రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలన్నారు.దేశవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచి డబ్బులు దోచుకుంటున్నారనిఅన్నారు. అటువంటి సంస్థలపై చర్యలు తీసుకోవాలనికోరారు. వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద మధ్య బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకుఅండగా ఉండాలన్నారు.పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్న నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేస్తూ నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వీరబాబు, బాలాజీ,దివాకర్, కార్తీక్, రాకేష్, రోహిత్, విద్యార్థి సంఘాల ఆయా సంఘాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ సంకల్పబలంతోనే అఖండ విజయం

- మీ ఆధరాభిమానాలకు రుణపడి ఉంటా
- కార్యకర్తల అభినందన సభలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



**అనపర్తి,మేజర్‌న్యూస్:** గడచిననలుగుదశబ్దాలుగాతమ కుటుంబానికి కార్యకర్తలే అండగా నిలిచారని.. వారి సంకల్ప బలంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అఖండ విజయం చేకూరిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు. బిక్కవోలు మండలం బలభద్రపురంలో కళ్యాణ మండపం లో గురువారం జరిగిన ఎన్ డి ఏ కార్యకర్తల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి గెలుపు నూతన శకానికి నాందిగా అభివర్ణించారు. గడచిన ప్రభుత్వ పాలన లో అరాచక శక్తులు రాజ్యమేలాయని, ప్రస్తుత ప్రభుత్వం పేదల పక్షపాతి గా అన్ని సంక్షేమ ఫలాలని అందిస్తు పాలన సాగిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.. మెగా డిఎస్సి వంటి జీవోలు పై సంతకాలు చేసిన ఘనత చంద్రబాబు దీనన్నారు. అనపర్తి నియోజకవర్గంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆదరణ, అందించిన విజయం మరువలేనిదని అన్నారు. ఈ సందర్భంగా వారి అభిమానానికి కృతజ్ఞతగా సభ వేదిక మీదే వారికి పాదాభి వందనాలు చేశారు. వారి సంక్షేమానికి సదా రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. నియోజక అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కార్యకర్తలకి అండగా ఉంటూ ప్రజారంజక పాలన సాగిస్తానని ఆయన తెలిపారు. తనకి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కూటమి ముఖ్య నేతలను ఆయన ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇండియా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుదల

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మండలంలో అంబాజీపేట, గంగలకుర్రు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యహ్నం 2 గంటల వరకు విద్యుత సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.రవికుమార్ ప్రకటనలో తెలిపారు. అంబాజీపేట, గంగలకుర్రు సబ్ స్టేషన్ పరిధిలో అంబాజీపేట, తొండవరం, వాకలగరువు, కె.పెదపూడి, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, మొసలపల్లి, నడిపూడి, పాలగుమ్మి, బండారులంక గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 33 కేవీ విద్యుత్ లైన్లు మరమత్తు పనులు చేపట్టనున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## యువతకు స్ఫూర్తిప్రధాత అల్లూరి : ఒమ్మి రఘురామ్

-ఘనంగా జయంతి వేడుకలు



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** యువతకు స్ఫూర్తిప్రధాత విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని ప్రముఖ విద్యావేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. గురువారంజగ్గంపేటమండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్తులూరు నాగబాబు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు జరిగాయి.అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి ఎంపీపీ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఒమ్మి రఘురామ్ పాల్గొని సీతారామరాజుగారిపోరాటపటిమ కొనియాడా రు.ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలిగితే దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులకు ఘన నివాళులు అర్పించడం అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వసంతకుమార్, ఎంపీటీసీలు చెరుకూరి జయరాజు,గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్,చిట్టిమాని సత్యనారాయణ , పంపనబోయిన అప్పాజీ, నీలపల్లి అప్పారావు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.